



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 31 ఆగష్టు 2025


## గ్రామాల్లో మొదలైన

# ఎన్నికల వేడి

**పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్  ఓటర్ల జాబితా విడుదల రిజర్వేషన్లపై ఉత్కంఠ  నేతల్లో గుసగుసలు**




**సంగారెడ్డి నియోజకవర్గం మేజర్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు పచ్చ జెండా ఊపడంతో, గ్రామాల్లో ఎన్నికల వాతావరణం రగిలింది. పంచాయతీ శాఖ ఇప్పటికే అన్ని పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికలే ప్రధాన చర్చావిషయంగా మారాయి.

రిజర్వేషన్లపై టెన్షన్

గ్రామాల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ఎస్సీ, బీసీ, మహిళా, సాధారణ రిజర్వేషన్లు ఎలా పడతాయన్న దానిపై నేతల్లో గుసగుసలు మొదలయ్యాయి.

వ్యూహరచన మొదలు

రిజర్వేషన్ల బట్టి ఎవరు పోటీ చేయాలన్నది స్థానిక నాయకులు, ఆశావహులు గుప్పుమంటూ చర్చలు జరుపుతున్నారు. వర్గాల వారీగా అంతర్గత వ్యూహరచన మొదలైంది.

“రిజర్వేషన్ లెక్కలు

మిగతా 2 లో..

## మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



లక్ష క్యూసెక్కుల నీరు సింగూరు నుండి మంజీరా  కు విడుదలతో వరద ప్రవాహ పెరిగే అవకాశం ఉన్నందున  మంజీరా నది  పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం  మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గ అమ్మవారి  పరిసర ప్రాంతాల వరద నీటి ప్రవాహ ఉధృతిని సంబంధిత అధికారులతో  కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగాఉండాలని,మహారాష్ట్రలోని లాతూర్ కర్ణాటకలోని సాయిగాం నుండి లక్ష క్యూసెక్కుల నీరు భారీగా వరద నీరు సింగూర్ కు చేరుకుంటుందని సింగూర్ నుండి మంజీరా ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేయాల్సి ఉన్నందున ఏడుపాయల వనదుర్గ



మిగతా 2 లో..

## మున్సిపల్ యంత్రాంగానికి సవాలుగా

# మారిన అక్రమ షెడ్లు

**మున్సిపల్ పరిధిలో పెరిగిపోతున్న...**
**అక్రమ షెడ్లపై ప్రజల అగ్రహం....**
**అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు...తొలగించాలంటూ అధికారులకు గ్రామస్తుల విన్నపం....**

**గుమ్మడిదల  మేజర్ న్యూస్**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో విచ్చల విడిగా షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. 2000, గజాల భూమిలో షెడ్లు, ఏర్పాటు చేసి, ఎలాంటి పరిణామాలు పాటించకుండా, వారి ఇష్ట రాజ్యాంగ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇండస్ట్రియల్ ప్రాంతానికి దగ్గరలో ఉన్న భూములపై కమర్షియల్ దందాలకు దిగుతున్న షెడ్ల వ్యాపారస్తులు, ఎలాంటి పర్మిషన్లు లేకుండా అధికారులను, మేము మేనేజ్ చేసుకున్నాం, అంటూ, వారి ఇష్టను మేరకు, మున్సిపల్ ఆదాయానికి భారీ గండి కొడుతూ, బారి షెడ్ల నిర్మాణాలు జరుపుతున్నారు. మున్సిపల్ పరిధిలో ఇష్టాను సారంగా అక్రమ షెడ్లు, నిర్మిస్తుంటే, అధికారులంతా గప్చుప్ గా ఉండటంపై, గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. చర్యలు తీసుకోవలసిన అధికారులే మౌనంగా ఉండటం చాలా



మిగతా 2 లో..

# రెండు బస్తాలకు 9 గంటల ప్రయాస

**చేగుంట: మేజర్ న్యూస్:**

**యూరియా రైతుల కష్టం**



2 లో..

# గ్రామాల్లో మొదలైన ఎన్నికల వేడి

(మొదటి పేజీ తరువాయి..)

అర్థమవుతుంది" అని స్థానిక నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామాల్లో రచ్చఎన్నికల వాతావరణం మొదలవడంతో గ్రామాల్లో గుసగుసలు, గుంపులు, చర్చలు, లెక్కలేసుకోవడాలు ఊపందుకున్నాయి."గ్రామ పంచాయతీని ఎవరి చేతుల్లోకి ఇవ్వాలి?" అన్న ప్రశ్నతో ప్రతి ఇంట్లో చర్చలు మసకబారుతున్నాయి.

# మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

అమ్మవారి టెంపుల్, ఎల్లాపూర్ పేరూరు బ్రిడ్జి ఈరోజు రాత్రి వరకు వరద తాకిడికి గురవుతుందని మంజీరా పరివాహక ప్రాంత ప్రజలందరూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ రెవిన్యూ మున్సిపాలిటీ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ ప్రజలందరూ సహకరించాలని అన్నారు.పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్యామ్, బ్రహ్మచారి సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**సంగారెడ్డి నియోజకవర్గం మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ శనివారం నాడు కొండాపూర్, సదాశివపేట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులను సమీక్షించారు.

పెండింగ్ కేసులపై కఠిన ఆదేశాలు

ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇన్వెస్టిగేషన్‌లో ఎలాంటి సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. అలాగే స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని, సత్వర న్యాయానికి కృషి చేయాలని ఆదేశించారు.

బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి దిశానిర్దేశం

బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది తమకు కేటాయించిన ఏరియాలో గస్తీ చేస్తూ, అనుమానితుల ఫింగర్ ప్రింట్స్‌ను 'పాపిలోన్' డివైస్ ద్వారా సేకరించాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్టులను ఎప్పటికప్పుడు చెక్ చేసి నిఘా పెట్టాలని సూచించారు.

వర్షాలు, పండుగలపై అప్రమత్తత

డతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా చెరువులు, కుంటల ఆనకట్టల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

త్వరలో జరగబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగల దృష్ట్యా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశించారు.

ప్రజల్లో అవగాహనపై దృష్టి

ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాలపై కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. నేరాల నివారణకు, జరిగిన నేరాల చేదనకు సీసీ కెమెరాలు కీలకమని పేర్కొంటూ, ప్రజలు వాటిని ఏర్పాటు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్, ఎస్ఐ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ యంత్రాంగానికి సవాలుగా మారిన అక్రమ షెడ్లు



(మొదటి పేజీ తరువాయి..)

విడ్డూరంగా ఉంది, అంటూ గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.షెడ్ల నిర్మాణానికి ముందుగా అనుమతి తప్పనిసరి..హెచ్ఎండిఏ పరిధిలో ఏదైనా షెడ్డు నిర్మాణం చేపట్టే ముందు హెచ్ఎండిఏ , నుండి నిర్మాణ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని అధికారులు తెలిపారు.ఆర్కిటిక్ ద్వారా తయారుచేసిన, నిర్మాణ ప్లాను హెచ్ఎండిఏ కి సమర్పించి ఆమోదం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలి.పర్మిషన్ లేకుండా నిర్మిస్తే జరిమానాలు, కూల్చివేత తప్పదు,పర్యావరణ పరిరక్షణ,సేఫ్టీ ప్రమాణాలు తప్పనిసరి

షెడ్డు నిర్మాణం పర్యావరణ, ప్రమాణాలు అగ్నిమాపక భద్రత నిబంధనలు పాటిస్తూ ఉండాలి, ఇదంతా ఏమి ఏర్పాటు చేయకముందే షెడ్ల నిర్మాణం చకచకా జరుగుతుంది.షెడ్ల యాజమాన్యాలకు, రాజకీయ నాయకుల అండ ఉండడంతో, రెచ్చిపోతున్న షెడ్ల యాజమాన్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ షెడ్ల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు గ్రామస్తులు,

# రెండు బస్తాలకు 9 గంటల ప్రయాస




(మొదటి పేజీ తరువాయి..)

అర్ధరాత్రి నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు టోకెన్ కోసము యూరియా కోసం రైతులు రైతు వేదిక వద్దకు రావడం తిరిగి ఇంటికి వెళ్లడం జరుగుతోంది. ఈ క్రమంలో శుక్రవారం యూరియా పంపిణీ జరుగుతుందని తెలిసిన మండలంలోని వివిధ గ్రామాల రైతులు అర్ధరాత్రి ఒంటిగంట నుండి మండల ప్రాంగణంలోని రైతు వేదికకు చేరుకున్నారు. కొంతమంది రెండు మూడు గంటల రాత్రి, మరి కొంతమంది అక్కడికి చేరుకొని చెప్పులు, గొడుగులు, చెట్టు కొమ్మలను వరుసలో పెట్టి కొందరు అక్కడే కొనుక్కుతిగా మరికొందరు వరుసలోకి ఎవరు దూరకుండా కాపలాకాశారు. తెల్లవారేసరికి రైతులు భారీ సంఖ్యలో బారులు తీరారు. అప్పటికే రైతు వేదికకు చేరుకున్న సహాయ వ్యవసాయ అధికారిణి మాధవి టూ కన్నులను సిద్ధం చేశారు. వరుసగా గత నాలుగు రోజులుగా తిరుగుతున్నామని రెండు బస్తాలు ఇస్తేనే గాని తాము తీసుకునేది లేదని రైతులు పట్టుబట్టగా, ఎకరా లోపల భూమి ఉన్నవారికి ఒక బస్తా, ఎకరపైన ఉన్నవారికి రెండు బస్తాలను పంపిణీ చేస్తామని మాధవి తెలుపగా రైతులు ఒప్పుకున్నారు. రైతులు భారీ స్థాయిలో బారులు తీరగా ఒక్కో రైతుకు ఉదయం 10 గంటల వరకు టోకెన్ల కోసము వరుసలో ఉండాల్సి వచ్చింది. టోకెన్లు దొరికిన రైతులు మధ్యాహ్నం 12 గంటల వరకు యూరియా బస్సుల కోసం దుకాణాల ముందు పడిగాపులు కాయాల్సి వచ్చింది. అయినా టోకెన్లు కోసం వరుస కట్టిన చాలామందికి వెను దీరగాల్సి వచ్చింది. అర్ధరాత్రి ఒంటిగంట నుండి ఉదయం 10 గంటల వరకు టోకెన్ల కోసం వరుస కట్టిన రైతులు మధ్యాహ్నం 12 గంటలు దాటే వరకు ప్రయాస పడాల్సి వచ్చింది. కాలా అనుగుణంగా వేయాల్సి ఉన్న యూరియా తమకు అందకపోతే పంటలను నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా వస్తుందని అధికారులు ఎంత చెప్పినా నాలుగు వందల బస్తాలు వస్తే ఏ రైతుకు సరిగా అందదని వారు నిరాశ వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో యూరియా అందించి ఆదుకోకపోతే వర్షాలతో ఇబ్బంది పడ్డ తాము, పంట ఎదగక, దిగుబడి రాక చాలా కష్టాలు పడాల్సి వస్తుందని రైతులు దీనంగా తెలిపారు.



# స్త్రీ శిశు సంక్షేమమే లక్ష్యం గా ముందుకు సాగుతున్నాం..

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...

దుబ్బాక మేజర్ న్యూస్:



దుబ్బాక నియోజక వర్గంలో లో స్త్రీ శిశు సంక్షేమమే అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో అంగన్వాడీ భవనాలు లేకుండా ఇబ్బందులు ఎదురవడంతో ఉపాధి హామీ పథకం ద్వారా 29 అంగన్వాడి భవనాలకు రూ.2.32 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని జంగపల్లి వీరారెడ్డిపల్లి అక్బర్ పేట చిన్న నిజాంపేట తాళ్లపల్లి మిరుదొడ్డి మండలంలోని అల్వాల కాసులాబాద్ మిరుదొడ్డి అందే దౌల్తాబాద్ మండలంలోని అప్పాయిపల్లి లింగాయపల్లి తాండ పోసానిపల్లి తిరుమలాపూర్ శేరిల్ల తొగుట మండలంలోని చందాపూర్ ఎల్లారెడ్డిపేట పెద్ద మాసంపల్లి బందారుపల్లి తుక్కాపూర్ రాంపూర్ రాయపోల్ మండలంలోని రాయపోల్ తిమ్మక్కపల్లి మంతూర్ ఎల్కల్ దుబ్బాక మండలంలోని ఆరెపల్లి గంభీర్ పూర్ వెంకటగిరి తండా, టేకుల తండా అకారం గ్రామాలకు తలా రూ. 8 లక్షల చొప్పున రూ. 2.32 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా అందించడంలో విఫలమైన ప్రభుత్వం



తొగుట:

రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తొగుట సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. తొగుట లో యూరియా కోసం రైతులు రాస్తారోకో చేయడంతో వారికి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య లతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం ఎన్నిసార్లు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేసినా యూరియా సరఫరా చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కోసం గత రెండు రోజులుగా రైతులు నిద్ర హారాలు మాని తొగుట చుట్టూ తిరుగుతున్నారన్నారు.. మార్పు రావాలంటూ అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత తో పూర్వ పాలనను గుర్తుకు తెస్తున్నారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. యూరియా కోసం పండుగ, పబ్బం లేకుండా రాత్రి పగలు, చేను చెలుక, ఆపద సంపద, వానా ఎండా లేకుండా రైతులు తిరుగుతున్నారని, కాంగ్రెస్ ను గద్దె నెక్కించినందుకా ఈ కష్టాలు అని ఆయన ప్రశ్నించారు. యూరియా కొరత లేదనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక్కసారి ప్రజల వద్దకు వొచ్చి మాట్లాడాలన్నారు.. సిద్దిపేట జిల్లాలో ఇతర మండలాలకు ఎక్కువ యూరియా సరఫరా చేస్తూ తొగుట మండలం మీద వివక్ష చూపుతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య ధ్వజమెత్తారు. సకాలంలో రెండు మూడు రోజుల్లో యూరియా అందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. ఈ సందర్భంగా రైతులు రాస్తారోకో తో ఇరువైపులా వాహనాలు నిలిపోయాయి. యూరియా కావాలి, కలెక్టర్ రావాలి, కెసిఆర్ రావాలి రేవంత్ పోవాలి అంటూ నినాదాలు చేశారు.. తొగుట సిఐ లతీఫ్, తహసీల్దార్ శ్రీకాంత్, ఏవో మోహన్ లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు రెండు రోజుల్లో 4 లారీల యూరియా పంపిస్తామని హామీ ఇవ్వడంతో పాటు రైతులకు ముందస్తుగా టోకెన్లు ఇస్తామని తెలుపడంతో రైతులు ఆందోళన విరమించారు.

# త్రాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు.

## త్రాగునీరు అందక గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు.....

## త్రాగునీరు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం....



మద్దూర్/మేజర్ న్యూస్....

ఉమ్మడి మద్దూర్ మండలంలోని కమలాయపల్లి గ్రామంలో గత వారం రోజులుగా త్రాగునీరు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన ఒరుగంటి శంకర్ ఆధ్వర్యంలో కమలాయపల్లి గ్రామంలో గ్రామస్తులు కాలి బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత వారం రోజులుగా గ్రామానికి త్రాగునీరు అందించడం లేదని దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి లోకేష్ రెడ్డికి, మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించిన ఎవరు పట్టించుకోకపోవడంతో రోడ్డుపై బైఠాయించడం జరిగిందని అన్నారు. విషయం తెలుసుకున్న ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి త్రాగునీటి సమస్యను త్వరగా పూర్తి చేస్తానని ఫోన్ ద్వారా హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని లేనియెడల తిరిగి గ్రామస్తులందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించండి

## చేర్యాల ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్



చేర్యాల మేజర్ న్యూస్

చేర్యాల : స్థానిక సంస్థల ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని చేర్యాల ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టు, ఎన్నికల నిర్వహణపై మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ముసాయిదా నోటిఫికేషను విడుదల చేసినట్లు తెలిపారు. అందులో ఏమైన అభ్యంతరాలు ఉంటే 30న శనివారం సాయంత్రం లోపు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఎంపీడీఓగా వాటిని పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ కోసం జిల్లా పంచాయతీ అధికారికి సమర్పిస్తామన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన వార్డు వారీగా తుది ఫోటోతో కూడిన ఓటర్ జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఒక వార్డులోని ఓటు మరో వార్డులో ఉంటే వాటిని వెంటనే తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితా షెడ్యూల్ పై గ్రామ పంచాయతీలోని వార్డులు వారీగా తయారు చేసిన జాబితాపై అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ముంజె మల్లేశం (కాంగ్రెస్), ఆనంతుల మల్లేశం (బీఆర్ఎస్), బూరుగు సురేష్ (బీజేపీ), అందె అశోక్ (సీపీఐ), కొంగరి వెంకట్ మావో సీపీఐ (ఎం), ఒగ్గు రాజు (టీడీపీ) అఖిలపక్షాల నాయకులు బండకింది అరుణ్ కుమార్, ఈరి భూమయ్య, వడ్లకొండ సంజీవులు, అందె నాని బాబు, రంగు శివ శంకర్, కాశెట్టి పాండు, ఆరుట్ల వినీత్, నంగి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ గోడౌన్ వద్ద యూరియా కోసం రైతుల ఎగబాటు....

మద్దూర్/దూళ్మిట్ట.మేజర్ న్యూస్...

దూళ్మిట్ట మండల కేంద్రంలోని సొసైటీ గోడౌన్ వద్ద శనివారం యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. రైతులు పంటలు సాగు చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ రైతులకు సాగుకు సరిపడా రాష్ట్ర ప్రభుత్వం యూరియా అందించకపోవడంతో అరకొర వసతిగా దూళ్మిట్ట మండల కేంద్రానికి అందించిన యూరియా కోసం రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో పలు రైతుల మధ్య తోపులాట జరిగింది. మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ అలీ ఆధ్వర్యంలో పోలీసులు రైతులను కట్టుదిట్టం చేశారు. యూరియా కోసం రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు బారులు తీరి అడికాపులు కాసారు. అధికారులు రైతులకు టోకెన్లు ఇచ్చి టోకెన్ ప్రకారం యూరియా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సాగుచేసిన పంటలకు సరైన సమయంలో ఎరువులను అందించలేక తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా ఎరువులను అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఓటర్ జాబితాను సవరించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి



**మద్దూర్/మేజర్ న్యూస్....**

గ్రామాలలో అధికారులు ప్రదర్శించిన ఓటరు జాబితా పూర్తిగా తప్పులు తడకగా ఉందని ఓటరు జాబితాను సవరించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటరు జాబితాలో చాలా తప్పులు దొర్లినట్లు తెలిపారు. ప్రధానంగా ఒక కుటుంబంలోని కుటుంబ సభ్యులు వేరువేరు వార్డులలో ఓటు హక్కును కలిగి ఉన్నట్టు తెలిపారు. మృతి చెందిన ఓట్లను తొలగించాలని గ్రామాలలో స్థానికంగా ఉండని ఓట్లను తొలగించాలని అన్నారు. అఖిలపక్ష సమావేశంలో తాము తెలిపిన అభ్యంతరాలను అధికారులు పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, మాజీ సర్పంచ్ లు గూళ్ల ఆనందం, అందే భూపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, నలుసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గూడ రవీందర్, పాల్గొన్నారు.

# కుంటలో పడి యువకుడు మృతి ..



**చేర్యాల మేజర్ న్యూస్ ........**

సూర్య చేర్యాల: ప్రమాదవశాత్తూ గ్రామ సమీపంలో ఉన్నకుంటలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సాయిబాబు (30) శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి మార్గంలో ఉన్న కుంటలో ప్రమాదవశాత్తూ పడినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న చేర్యాల, కొమురవెల్లి పోలీసులు కుంట పరిసర ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో సిద్ధిపేట జిల్లా కేంద్రం నుంచి రెస్క్యూ టీమ్ సిబ్బంది వచ్చి స్థానిక యువకుల సహాయం తో శవాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం శవాని చేర్యాల మార్చురీకి తరలించారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఓటర్ జాబితాను సవరించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి.



**మద్దూర్/మేజర్ న్యూస్....**

గ్రామాలలో అధికారులు ప్రదర్శించిన ఓటరు జాబితా పూర్తిగా తప్పులు తడకగా ఉందని ఓటరు జాబితాను సవరించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటరు జాబితాలో చాలా తప్పులు దొర్లినట్లు తెలిపారు. ప్రధానంగా ఒక కుటుంబంలోని కుటుంబ సభ్యులు వేరువేరు వార్డులలో ఓటు హక్కును కలిగి ఉన్నట్టు తెలిపారు. మృతి చెందిన ఓట్లను తొలగించాలని గ్రామాలలో స్థానికంగా ఉండని ఓట్లను తొలగించాలని అన్నారు. అఖిలపక్ష సమావేశంలో తాము తెలిపిన అభ్యంతరాలను అధికారులు పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, మాజీ సర్పంచ్ లు గూళ్ల ఆనందం, అందే భూపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, నలుసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గూడ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా సిద్ధం....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**



స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్లో పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో రాంప్రసాద్ అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా పై పోలింగ్ స్టేషన్లో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వివిధ రాజకీయ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ పి అమరేందర్,మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్ సాయిలు కు విజ్ఞప్తి చేశారు.రాజకీయ నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్లో పై ఇలాంటి అభ్యంతరాలు లేవని తెలియజేశామని అన్నారు.

# మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో.. వివిధ పార్టీల సమావేశం..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జుహార్ ఖాన్ అధ్యక్షతన స్థానిక ఎలక్షన్ల నిర్వహణ పైన వివిధ పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులతోటి స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించి నాయకుల యొక్క అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతురి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాజీ ఎంపిటిసి చంద్ర సాగర్ మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాత్రే వెంకటేశం ఎంపీఓ బాలాజీ జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కూడావెల్లి గంగా హారతి కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్

**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట-భూంపల్లి మండలంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం వాగు ఒడ్డున గంగా హారతి కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దుబ్బాక నియోజకవర్గం ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని ప్రార్థించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన బాలయ్యకు సన్మానం...

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన బాలయ్య, శనివారం ఉద్యోగ విరమణ వీడ్కోలు సందర్భంగా బాలయ్య దంపతులను ఎంపీడీవో రాజిరెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది కలిసి శాలువాతో సన్మానించి మెమొంటోస్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీవో వెంకట నరసింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, రవితేజ, శ్రీధర్, వినయ్, కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



భారీ వర్షాల కారణంగా రామాయంపేట నుంచి నిజాంపేట వెళ్లే మార్గంలో కోనాపూర్ బ్రిడ్జి వద్ద 33 కేవీ విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు నీటి ప్రవాహాన్ని లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈ ధైర్యసాహసాలను ప్రదర్శించిన ఏఎల్ఎంలు దేవుని రాజేష్, శశాంక్‌లను ఏడీఈ, ఏఈ గణేష్ అభినందించారు. వారి కృషితో గ్రామాలకు కరెంట్ ను పునరుద్ధరించడం జరిగింది.

## నిజాంపేట ఓటర్ జాబితా విడుదల

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం ఓటర్ జాబితా ను విడుదల చేసినట్లు కార్యదర్శి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేటకు సంబంధించి ఓటర్ జాబితా లిస్టులో తమ వార్డ్ పేరు సరైనదా లేదా తప్పులు చూసుకోవాలని తప్పులు ఉన్నట్లయితే కార్యదర్శి కి తెలుపాలన్నారు. తప్పులు దొర్లినట్టయితే తిరిగి సరి చేసుకోవచ్చన్నారు. కారోబార్ కొండల్ రెడ్డి, ఉన్నారు.

## ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...

**రామాయంపేట మేజర్ న్యూస్**

గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా నిజాంపేట మండలం జెడ్ చెరువుతాండ గ్రామానికి చెందిన రామావత్ శంకర్, కమ్లి, లాలీబాయ్, ల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇండ్లు పూర్తిగా దెబ్బ తినడంతో ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇల్లు కట్టుకుందామని అనుకున్న కట్టుకొని పరిస్థితిలో ఉన్నామని. ఇకనైనా అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూడాలని బాధితులు మొరపెట్టుకున్నారు. అలాగే ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్, సొంత గ్రామం అయిన గ్రామస్తులకు శిధిలా వ్యవస్థలో ఉన్న వారికి టాపర్లను అందించకపోవడం ఏమిటో అని పలువురు చర్చించుకుంటున్నారు.



# పదోన్నతి పొందిన ఎస్జిటి ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వాలంటీర్లు నియమించాలి

## - ఎస్టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



**వెల్దుర్తి, మేజర్ న్యూస్..**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా మార్పులు తీసుకొస్తున్న విషయం చాలా హర్షించదగిన అంశమని ఎస్జిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికేలా వెంకటేశం అన్నారు. శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ.. 12 సంవత్సరాలుగా బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులందరికీ బదిలీలు కల్పించి వారి ఇబ్బందుల నుండి దూరం చేసిన విషయం ఎల్లప్పుడూ మరువలేనిదన్నారు. కేవలం బదిలీలే కాకుండా అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ ఎన్నడూ లేని విధంగా ఒకే సంవత్సరంలో రెండుసార్లు పదోన్నతులు కల్పిస్తూ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులు జరుగుతున్న క్రమంలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా ప్రాథమిక విద్య వ్యవస్థకు సేవలందించి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో ఈనెల 26 వరకు పనిచేసి అర్హత కలిగిన వివిధ కేటగిరిల్లో పదోన్నతి పొంది ప్రాథమిక పాఠశాలను వదిలి వెళ్ళటం జరిగిందని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు నష్టం కాకుండా వీరి స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాలకు వ్యాయమ ఉపాధ్యాయులను కాంట్రాక్టు పద్ధతిన నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన క్రమంలో ప్రాథమిక పాఠశాలలకు కూడా వ్యాయమ ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు చేపడుతూ ఏ విద్యలో రాణించాలన్న పునాది ప్రాథమిక పాఠశాలలే కావున వీటి నుండే పునాది బలంగా నిర్మించాలని అందుకనే ప్రతి ప్రాథమిక పాఠశాలకు వ్యాయమ ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ జి టి యు రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



**రేగోడు మేజర్ న్యూస్:**

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ హెచ్చరించారు. శనివారం రేగోడు మండలంలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జావిద్ తో కలిసి తనిఖీ చేశారు. మండలంలో వర్షాలకు దెబ్బతిన్న వరి పత్తి పంటలను పరిశీలించి రైతులకు వర్షపునీరు నిల్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వరి మరియు పత్తి పంటలో నీరు అధికంగా ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. ఎరువుల వాడకం, పై పాటుగా వేసే ఎరువులు, పురుగు మందుల పిచికారిని తాత్కాలికంగా నిలిపివేయాలని, వర్షాలు తగ్గిన తరవాత పంట త్వరగా కోలుకోవటానికి, లీటరు నీటికి 5 గ్రా చొప్పున 19.19.19 ద్రావణాన్ని లేదా లీటరు నీటికి 5-10 గ్రాముల మల్టి కెని పిచికారి చేయాలని తెలిపారు. పత్తిలో అధిక వర్షాల కారణంగా వడలు తెగులు ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా కాఫర్ ఆక్సీక్లోరైడ్ కలిపి మొక్కల మొదళ్ళలో తడిచేవిధంగా పిచికారి చేయాలని ఆయన తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత పొలంలో అంతర కృషి చేయడం వల్ల కలుపు మొక్కలను తొలగించడంతో పాటుగా పొలంలో అధిక తేమను తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మహేశ్, భూలక్ష్మి రైతులు పాల్గొన్నారు

# కన్నుల పండగ గా వినాయక నవరాత్రులు:

**కొల్చారం మేజర్ న్యూస్..**



మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాల్లో వినాయక చవితి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు భక్తులు తమ శక్తి మీద పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తున్నారు కొల్చారం లోని శివాలయం మఠం గణపయ్య పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పూజా కార్యక్రమంలో గంగసాని వనిత రాజిరెడ్డి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు కొల్చారం గ్రామ వేద పండితులు శ్రీనివాస శర్మ వేద మంత్రాలతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో పట్లూరి నర్సింలు జూలకంటి సంగమేశ్వర్ కొల్చారం సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ తమ్మలి సంతోష్ చెన్నయ్య ముత్యం రఘు చిన్న రాములు చౌరిగారి సంతోష్ ఆరుగొండ అశోక్ కుమార్ సంజీవరావు వినాయక మండలి సభ్యులు తదితరు లు పాల్గొన్నారు.

## మట్టి గణపతికి కమిషనర్ బి. కిషన్, సీఐ ఎం.రవీందర్ రెడ్డిల ప్రత్యేక పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పాత కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మట్టి గణపతిని కమిషనర్ కిషన్, సిఐ ఎం.రవీందర్ రెడ్డిలు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా పారిశుద్ధ్య కార్మికులు పర్యావరణ పరిరక్షణను చాటుతూ మట్టి గణపతిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్వో నర్సింలు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు, రఘురాంరెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రశాంత్, అర్చకుడు పరాస్, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన యూరియా సరఫరా చేయాలి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తోందని బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్, జిల్లా గిరిజన సంఘం నాయకులు వినోద్ నాయక్ అన్నారు. రైతులు కష్టపడి పంటలు పండిస్తున్నప్పటికీ సమయానికి యూరియా అందక దిగుబడులు తగ్గిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఎరువులను అందజేసి రైతుల పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## వట్టిపల్లి మండలంలో,వివిధ గ్రామాలలో ,పంటలను పరిశీలించిన ఏవో శ్రీనివాస్ రెడ్డి.



**వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలో, ఏవో శ్రీనివాస్ రెడ్డి గొర్రెకల్ ,నాగులపల్లి, బిజిలిపూర్ ,పలువట్ల ఉసిరిక పల్లి మొదలగు గ్రామాలలో పంటలను పరిశీలించినారు .గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా! పలు పంటలు దెబ్బతిన్నాయి. వాగుల పక్కన గల పొలాల నుండి నీరు ప్రవహించడం చేత ఇసుక, మట్టి, పేరుకపోయినది. ప్రభుత్వ ఆదేశానుసారం పంటలు దెబ్బతిన్న పొలాల వివరాలు పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక పంపుచున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలియజేసినారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి తో పాటు, ఎఇలు, ప్రవీణ్ ,కళ్యాణ్, రైతులు ఉన్నారు.

## యూరియా కోసం కేంద్రాల ముందు బారులు తీరిన రైతులు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు యూరియా కోసం బారులు తీరారు. యూరియా సరఫరాపై కొనసాగుతున్న పరిస్థితి నేపథ్యంలో రైతులు కేంద్రాల ముందు బారులు తీరారు. రైతులకు సరిపడ యూరియా బస్తాలను తక్షణమే సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. యూరియా సరఫరా లో ఆలస్యంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ ప్రాధాన్యత గల అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని చిత్రాలు గీశారు. చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. సీడ్ బాల్స్ నాటిన విద్యార్థులు గత వారం రోజులుగా కొడకంచి గ్రామంలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు సీడ్ బాల్స్ తయారు చేసి స్థానిక అమ్మ చెరువు సమీపంలో శనివారం భూమిలో నాటారు. పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ ఫౌండేషన్ సభ్యులు వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు సంయుక్తంగా చెరువు కట్ట పొడవున దాదాపు 300 పండ్లు పూల మొక్కల సీడ్ బాల్స్ లను భూమిలో నాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగిలి మాల, ఫౌండేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ సుందర్, గజేంద్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంథోనీస్ ఫ్రెషర్స్ డే సంబరాలు



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినులను ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈ. సాల్మాన్ రెడ్డి , విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ "విద్యనే మన భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుతుంది" అన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు జ్ఞాపికలను అందజేశారు. అలాగే డైరెక్టర్లు విజయకుమార్ రెడ్డి, జయబాలరెడ్డి చేతుల మీదుగా ఆటల పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఫ్రెషర్స్ డేలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థిని నిషత్ అంజుమ్ ను "మిస్ ఫ్రెషర్స్"గా ఎన్నుకున్నారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జవహర్ , అకాడమిక్ కౌన్సిలర్ డా. కృష్ణకుమారి , అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## మోడల్ స్కూల్లో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థిని విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జి అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని తెలంగాణ మోడల్ పాఠశాలలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, తాహసిల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో షరీఫ్,పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిదే బాధ్యత ఉపాధ్యాయులే నన్నారు తాను కూడా రాయికోడ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని న్యాయవాదిగా, ఎంపీపీగా, జడ్పిటిసిగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కొనసాగుతున్ననన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉత్తములుగా ఎదగాలని ఆయన సూచించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు 80 శాతం ఏర్పాటైనట్లు మరొక 20 శాతం త్వరలోనే ఏర్పాటుచేయానున్నట్లు చెప్పారు. విద్య వైద్యరంగంపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు స్పెషల్ ఆఫీసర్ జగదీష్ మాట్లాడుతూ లైబ్రరీ చైర్మన్ అంజయ్య తన సొంత డబ్బులతో మోడల్ స్కూల్ కు చెట్లను ఇప్పించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు ఈయొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య,వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ మాజీ ఎంపీటీసీలు నెల్లూరు ఆగమయ్య మహంకాళి రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ కె పాండు నాయకులు డాక్టర్ వెంకటేష్ ఒగ్గు శ్రీనివాస్ ప్రవీణ్ ఎం శివకుమార్ సిద్ధన్న సంతు పటేల్ పలువురు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలపై కొరడా

## పంచాయతీ అధికారుల పనితీరుకు ప్రజల హర్షం
## అక్రమ నిర్మాణాలు, కబ్జాలు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు
## జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. మల్కాపూర్ శివారులో పార్కు స్థలాన్ని కబ్జా చేయడం, మునిదేవునిపల్లి శివారులో అనుమతులు లేకుండా వెంచర్ల చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించడం, వెంచర్లలో అక్రమ నిర్మాణాలపై సూర్య దినపత్రిక వరుస కథనాలను ప్రచురించగా, దీనికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారులు దూకుడు ప్రదర్శించారు. డిపిఓ సాయిబాబాడీఎల్పీఓ అనిత ఆధ్వర్యంలో అధికారులు, గ్రామ కార్యదర్శులు, మండల పంచాయతీ సిబ్బంది, పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కఠిన చర్యలు ప్రారంభించారు. ప్రభుత్వ భూములు, పంచాయతీ స్థలాలను ఎవరైనా ఆక్రమించినా వదిలిపెట్టబోమని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పంచాయతీ అధికారుల పనితీరును హర్షించారు. "అక్రమ నిర్మాణాలపై ఇలాంటి చర్యలు కొనసాగాలి, సూర్యా పత్రికలో వచ్చిన వరుస కథనాలే ఈ కఠిన చర్యలకు కారణం" ఎవరూ అక్రమ నిర్మాణాలకు తెరతీయకూడదన్న బలమైన సందేశం వెలువడింది. ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో అధికారులు చూపుతున్న పనితీరుకు నిదర్శనం

## అభివృద్ధికి నోచుకోనీ కుతుబ్షాయిపేట

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ మధిర గ్రామం కుతుబ్షాయిపేట ఇప్పటికీ కనీస అభివృద్ధికి నోచుకోలేదు. రోడ్డు సదుపాయం లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుతుబ్షాయిపేటలోని ఏడు%-%ఎనిమిది వార్డులలో ఓట్లు మల్కాపూర్ గ్రామంలో కలిపి ఉండటం వల్ల పరిపాలన సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు వార్డుల ఓట్లను ఒకేచోట కలిపి ఏర్పాటు చేస్తే సమస్యలు తొలగుతాయని మాజీ వార్డ్ మెంబర్ సత్యనారాయణ గ్రామస్థులతో కలిసి శనివారం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.

## పలు పరిశ్రమల నిర్వాకం



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్, గడ్డపోతారం మున్సిపల్ పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా వాయు కాలుష్యం, రసాయన వ్యర్థా జలాలను, రసాయన విశా వాయువులను వాతావరణం లోకి విడుదల చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విష వాయువులు గాల్లోకి చేరి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమల వ్యవహారంపై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వాతావరణం లోని మార్పులు అదులుగా చేసుకొని పరిశ్రమల యజమాన్యం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని తీవ్రంగ మండిపడుతున్నారు. పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు, స్థానిక ప్రజలకు ముక్కుపూటలు అదిరేలా వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నారు. విషవాయువులు వ్యాపించాయని తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల పై పిసిబి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

## శిల్పారామం తరహాలో వినాయక మండపం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



శిల్పారామం తరహాలో వినూత్నంగా వినాయక మండపాన్ని ఏర్పాటుచేసి నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నారు. సదాశిపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో వీరభద్ర యూత్ ఆధ్వర్యంలో శిల్పారామం తరహాలో మండపాన్ని ఏర్పాటు చేసి మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్టించారు. కాలుష్య నియంత్రణ కోసం మట్టి వినాయకుడిని నెలకొల్పడం జరిగింది నిర్వాహకులు తెలిపారు. వినూత్నంగా ఏర్పాటుచేసిన మండపాన్ని చూసి భక్తులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు . వినాయక మండపాన్ని ఏర్పాటుచేసిన వీరభద్ర యూత్ సభ్యులను కాలనీ పెద్దలు అభినందించారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భవిత కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు సదాశివపేట పట్టణ ఎస్సై కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి కనీసం అవగాహన కలిగి ఉండాలని అలాగే మొబైల్ చాలా తక్కువగా వాడాలని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు భవిత కళాశాల అనునిత్యం కృషి చేస్తుందని ప్రిన్సిపల్ బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.




## జనప్రియ హొటల్స్ అధినేత రాజు ఆధ్వర్యంలో అన్నదానం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



వినాయక నవరాత్రుల సందర్భంగా శనివారం స్థానిక ఎస్ వి కాలేజ్ ప్రక్కన గల హనుమాన్ మందిరంలో జనప్రియ హొటల్ అధినేత రాజు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులలో అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినారు .మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ,23 మంది లబ్ధిదారులకు 10 లక్షల ఐదువేల రూపాయలచెక్కులు అందజేసినట్లు ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి తెలియజేసినారు. ఆత్మ కమిటీ అధ్యక్షులు, ఎన్ కచూర్ రావు మాట్లాడుతూ !ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది అన్నారు. పార్టీ భేదం లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధిఎవరైనా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ జోషి, ఎన్ కచూర్ రావు, గోపాల్ రెడ్డి, దిగంబర రావు ,హబీబ్ భాయ్, మొదలగు వారు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ బోర్డు మున్సిపాలిటీగా మార్పు

**జిన్నారం మేజర్ న్యూస్:**




జిన్నారం మండలాన్ని ఇటీవల మున్సిపాలిటీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ గా తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. వెనువెంటనే గ్రామపంచాయతీ కార్యాలయం కాస్త పేరు మారింది. జిన్నారం మున్సిపాలిటీగా అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. ఇకనుంచి ఈ భవనం నుంచే కమిషనర్ కార్యకలాపాలను నిర్వహించనున్నారు. ప్రజలు తమ సమస్యలను ఇక్కడే విన్నవించుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కొత్త బోర్డు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆసక్తిగా బోర్డును తిలకిస్తున్నారు.

## అన్నప్రసాదా వితరణ చేసిన సిద్ధివినాయక ఉత్సవ కమిటీ సభ్యులు


**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో సిద్ధివినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడికి శనివారం నాడు కమిటీ సభ్యులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి మండపం వద్ద అన్నప్రసాదా వితరణ గావించడం జరిగింది.













# మంజీర పరివాహక ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.

## -నాగులగారి మల్లేష్ గౌడ్అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ

**కొల్చారం మేజర్ న్యూస్.....**

మహారాష్ట్రలోని లాతూర్ కర్ణాటకలోని సాయిగంలో కురుస్తున్న భారీ వర్షాలతో వరదలు సింగూరు ప్రాజెక్టుకు సుమారు లక్ష క్యూసెక్కులు వస్తున్నందున సింగూరు ప్రాజెక్టు నుంచి ఆరు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నట్లు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి ఆదేశాల మేరకు కొల్చారం మండలంలోని నది పరివాహక ప్రాంతాలైన ఎనగండ్ల మాందాపూర్ కోనాపూర్ పైతర తుక్కాపూర్ సంగాయిపేట. చిన్న గణపుర్ ఏడుపాయల పరివాహక ప్రాంతం మరియు రాంపూర్ కిష్టాపూర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీడియా ద్వారా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు

# విధులకు ఆటంకం కలిగించారని ఇద్దరిపై కేసు.

**రామాయంపేట మేజర్ న్యూస్):**

విధులకు ఆటంకం కలిగించినందుకు ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ రాజేష్ రామాయంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శనివారం రోజు పోలీస్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించినందుకు అదే గ్రామానికి చెందిన మొగుళ్ళ స్వామి, గౌరీ రాములుపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులపై ఎవరైనా గొలుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు.

# ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల అభ్యంతరాల స్వీకరణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ లిస్ట్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని ఆ ఓటర్ లిస్టులో ఓటర్ పేరు,చిరునామా,వార్డ్ మారడం ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శులను కలిసి సరైన వివరాలు ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఎంపీడీఓ ఎం ఎం షరీఫ్ తెలిపారు,ఈ సందర్భంగా శనివారం నాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు ఉంటే చేయించుకునేల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.



# జోగిపేట అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడుగా రాజ శేఖర్ కులకర్ణి

## ప్రధాన కార్యదర్శి గా పులుగు గోపాల్

**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట అయ్యప్ప సేవా సమితి (అయ్యప్ప ఆలయం అభివృద్ధి కమిటీ) నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక ayyappa ఆలయంలో నిర్వహించిన సమావేశంలో.. అధ్యక్షుడుగా రాజశేఖర్ కులకర్ణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పులుగు గోపాల్ రావు, కోశాధికారి గా బంధం కిషోర్ లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. గౌరవాధ్యక్షులుగా జహంగీర్ రెడ్డి, రుద్రారం మాణయ్య, ఉపాధ్యక్షులుగా అల్లె శ్రీకాంత్, గాజుల నవీన్, శ్యామ్ ప్రసాద్, చిట్టిబాబు, సార శ్రీధర్, కార్యదర్శులుగా రంగంపేట రాజు, అనంతరాజు, సందీప్ గౌడ్, ఆకుల సాయి, దత్తు, తదితరులు ఎన్నికయ్యారు.. ఈ సందర్బంగా అధ్యక్షుడు రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి పులుగు గోపాల్ రావు, కోశాధికారి కిషోర్ లు మాట్లాడుతూ.. అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం అందరి సహకారం కృషి చేస్తామని అన్నారు.. తమను ఎన్నుకున్నందుకు వారు అయ్యప్ప సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు..

# ఎల్లమ్మ ఆలయ సమీపంలో శిథిలమైన రోడ్డుకు మరమ్మత్తులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎల్లమ్మ ఆలయ సమీపంలోని ఆర్ అండ్ బి రోడ్డు శిథిలమై గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కమిషనర్ వెంకటరామయ్య ఆదేశాలతో గుంతలు పడ్డ చోట్ల 40 ఎంఎం కంకర మట్టి పోయించి మరమ్మత్తులు చేయించారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదారం గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, నవీన్, బలరాం గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూరియా ఇవ్వకుంటే ధర్నా తప్పదు:

**కొల్చారం మేజర్ న్యూస్ ......**

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలోగత నెల రోజులు నుంచి యూరియా ఇవ్వడం లేదని మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో శనివారం రైతులు రాస్తారోకో నిర్వహించగా విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మొయినుద్దీన్, ఏవో శ్వేతా కుమారి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం రంగంపేట వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులతో మాట్లాడారు. తాసిల్దార్ మాట్లాడుతూ ఆదివారం రంగంపేట సొసైటీ కి తప్పకుండా ఒక లారీ యూరియా బస్తాలు తెప్పిస్తామని హామీ ఇచ్చారు. రైతులు మరో లారీ అవసరం చెబుతున్నారని, మరి లారీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. రైతు వేదికలో నమోదు పుస్తకం ఏర్పాటు చేసుకుని ప్రతి రైతుకు యూరియా చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు తమ వెంట పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తెచ్చుకోవాలన్నారు. ఇదిలా ఉండగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్, రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగె రమేష్ మాట్లాడుతూ ఆదివారం తప్పకుండా యూరియా బస్తాలు తెప్పిస్తామన్న తన హామీ మేరకు రైతులు శాంతించారని, ఈ మేరకు అధికారులు చొరవ చూపి యూరియా బస్తాలు తెప్పించాలన్నారు. లేదంటే ఆదివారం రైతులతో పాటు రంగంపేట సహకార సంఘం పాలకవర్గం సైతం ధర్నాలో పాల్గొంటామన్నారు.



# అధికారులు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా రేషన్ కార్డుల పంపిణీ

**రేగోడు మేజర్ న్యూస్:**



పండగ వాతావరణం లో అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను శనివారం రేగోడు తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దత్త రెడ్డి,పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు,మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటుమియా చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొలువుదీరినందున ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రేగోడు మండలంలో 974 నూతన రేషన్ కార్డులు,రేషన్ కార్డు కలిగి ఉండి పేరు నమోదు చేసుకున్న1433 మందిలబ్ధిదారులు,ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున2892 మంది లబ్ధిదారులకు ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, ఎస్సై పోచయ్య, గిర్దవార్ లు ఫెరోజ్,విజయలక్ష్మి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నే విజయ భాస్కర్,మాజీ ఎంపీటీసీలు నాగిరెడ్డి, గాండ్ల నర్సింహులు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పిర్యా నాయక్,ఏఎంసీ డైరెక్టర్ భద్ర రెడ్డి,పిఎసిస్ ఉపాధ్యక్షులు రాధా కిషన్, పిఎసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ ,మల్లికార్జున్,గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప,బిషప్,మొఖీమ్,దేవేందర్,దర్శన్, రాములు, రేషన్ కార్డు లబ్ధిదారులు,రెవెన్యూ సిబ్బంది లక్ష్మణ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండలం అనంతసాగర్ గ్రామములో తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం ( %ు=ఎఖ) % శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో పసుపు , వరి, ప్రత్తి, అల్లం , కంది పంటలను మరియు బొప్పాయి తోటను పరిశీలించారు. ప్రధానంగా పసుపులో చీడ పీడల తెగుళ్ళ యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పసుపు పంటలో వేరు పురుగు గాయ లక్షణాలు గమనించడం జరిగింది, నివారణకు కార్బోఫ్యూరాన్ 3 గుళికలు ఎకరాకు 6 కిలోలు వాడి నివారించవచ్చు అని తెలిపారు వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా గమనించడం జరిగింది నివారణకు కార్తప్ హైడ్రో క్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి 2 గ్రా. కలిపి పిచికారి చేయాలి అని అన్నారు. పసుపు పంటలో విత్తిన పంట మొలిచిన తర్వాత మొక్కలపై ఎగదోసె పద్ధతి ( ఎర్తింగ్ అప్) వల్ల నీరు గాలి బాగా అంది, పెరిగిన దు పను సూర్యరష్మి నుండి కాపాడటం వల్ల మార్కెట్లో మంచి నాణ్యత కలిగి మంచి రేటు లభించును అని తెలపడం జరిగింది. ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగుల గాయ లక్షణాలు యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగింది. కంది పంటలో ఎరువుల యాజమాన్యం మరియు శనగ పచ్చ పురుగు నివారణ చర్యలు రైతులకు తెలియజేశారు. బొప్పాయి తోటలో అక్కడక్కడ రింగ్ స్పాట్ వైరస్ లక్షణాలు గమనించడం జరిగింది నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ లేదా ఫిఫ్రోనిల్ 2 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం -సంగుపేట్ శాస్త్రవేత్తలు డా. నిర్మల, డా. అరుణ మరియు రాహుల్ విశ్వకర్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్ రాజ్,రవి, యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్ ,గ్రామ రైతులు ఆయాజ్, వహీద్ మియా, మస్తాన్ అలీ, ప్రకాశం, అమినోద్దీన్, రాములు, పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. శనివారం నాడు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామ శివారులో గల బిఎస్సార్ గార్డెన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పుడు కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండేళ్లు కావస్తున్న మాటలు చెప్పడం తప్ప చేతలు చేయడం లేదని అన్నారు. ప్రతి గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అక్కడక్కడ రోడ్లు వేస్తున్నప్పటికీ.. కొత్తగా ఏ గ్రామంలో సిసి రోడ్లు నిర్మించలేదని అన్నారు. జిల్లా మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ అభివృద్ధి చేయడంలో శూన్యమని ఆయన అన్నారు. ప్రస్తుతం రైతులకు కావలసిన ఎరువులు (యూరియా) కొరత తో రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వారి గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్, నాయకులు, శివశంకర్ పాటిల్, పరశురామ్ గౌడ్, భాస్కర్, మౌలానా, కుత్బుద్దీన్, వెంకటేశం, శంకర్, విట్టల్, తుడుం దుర్గయ్య, దత్తు గౌడ్,ఉన్నారు

# గణేష్ గడ్డ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

**రేగోడు మేజర్ న్యూస్:**

గణేష్ గడ్డ ఆలయం వద్ద ప్రతిష్టించిన గణేష్ ప్రతిమ ఏర్పాటు చేశారు. శనివారం రేగోడులో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.